PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

శుక్రవారం 06-03-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 184 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు

- అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలతో పెట్టుబడిదారుల్లో పెరిగిన ఆందోళన
- 1122 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్.. 385 పాయింట్లు పతనమైన నిఫ్టీ
- 10 నెలల కనిష్ట స్థాయికి సెన్సెక్స్.. ఆరు నెలల కనిష్టానికి నిఫ్టీ




## రాజ్యసభ బరిలో బీజేపీ
# హేమాహేమీలు

- బీహార్ నుంచి నితిన్ నబీన్, శివేష్ కుమార్
- తొమ్మిది మంది అభ్యర్థులను ప్రకటించిన హైకమాండ్

## ఇరాన్కు న్యూక్లియర్ బాంబ్ లేదు



- తయారు చేస్తున్నట్లు ఎలాంటి ఆధారాలు లేవు
- ఇరాన్ వద్ద అణు గ్రేడ్ యురేనియం నిల్వలున్నాయి ఇది ఆందోళన కలిగించే విషయం ఐఏఈఏ డైరెక్టర్ జనరల్ రాఫెల్ గ్రోస్సీ

## రూపాయికి
# యుద్ధం సెగ



### డాలర్తో పోలిస్తే ఆల్ టైమ్ కనిష్టానికి పతనం

పశ్చిమాసియాలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య దాడులు తీవ్రం కావడంతో భారత రూపాయి విలువ బుధవారం కుప్పకూలింది. ముడిచమురు ధరలు ఆకాశాన్ని తాకడం, అంతర్జాతీయ మార్కెట్లో డాలర్కు డిమాండ్ పెరగడంతో రూపాయి విలువ ఎన్నడూ లేని విధంగా 92.41 వద్ద చరిత్రాత్మక కనిష్ట స్థాయికి చేరుకుంది. మంగళవారం 91.47 వద్ద ముగిసిన రూపాయి విలువ, బుధవారం ఉదయమే 92 మార్కును దాటేసింది. చివరకు బ్లూమ్బర్గ్ డేటా ప్రకారం 92.15 వద్ద స్థిరపడింది.

## రాజ్యసభకు వెళ్లే
# పెద్దలెవరో?

- నేడు నామినేషన్లకు చివరి రోజు - ఢిల్లీ అధిష్టానంతో సీఎం రేవంత్ సుదీర్ఘ చర్చలు - చర్చల్లో పాల్గొన్న మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ - అభిషేక్ సింఘ్వీ పేరు దాదాపు ఖరారైనట్టే? మిగిలిన స్థానానికి పలువురు పోటీ? - బీఆర్ఎస్ పోటీకి దిగితే పరిస్థితి ఏంటని అధిష్టానం ఆరా ఎంఐఎం సహకారం ఉందన్న సీఎం, పీసీసీ చీఫ్‌లు



తెలంగాణలో వేసవి ఎండల కంటే ఎక్కువగా రాజ్యసభ ఎన్నికల వేడి సెగలు రేపుతుంది. రాష్ట్రం నుంచి కాంగ్రెస్ కు చెందిన అభిషేక్ సింఘ్వీ, బీఆర్ఎస్ కు చెందిన సురేష్ రెడ్డిల పదవీ కాలం ముగియ్యడంతో వారి స్థానంలో ఇద్దరు అభ్యర్థులకు ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుంది. ఇప్పటికే రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల దాఖలు ప్రక్రియ కొనసాగుతుండగా.. నామినేషన్ల దాఖలుకు నేడు 5వ తేదీ చివరి రోజు. దీంతో ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్ లు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నాయి.

## యుద్ధ ప్రాతిపదికన
# సింగూరు ప్రాజెక్ట్



- డ్యామ్ సేఫ్టీ పనులను పూర్తి చేయాలి
- జులై నెలాఖరులోగా రైతులకు సాగునీరు అందించాలి.
-ఉగాదిలోగా పెద్దారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పనులకు శంకుస్థాపన చేయాలి
- మంత్రులు ఉత్తమ్, దామోదర్ రాజనర్సింహ, వివేక్

## 8 మంది ఎమ్మెల్యేలపై
# ఫిర్యాదులు

- రాహుల్ గాంధీ ఆదేశాలతో వారితో మాట్లాడిన పీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ - డీసీసీలకు ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా సపోర్టు చేయాలి - అందరినీ కలుపు కుంటూ పని చేయాలని డీసీసీలకు కీలక ఆదేశాలు



జిల్లా అధ్యక్షులకు నేతలంతా సహకరించాల్సిందేనని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మరోసారి నొక్కి చెప్పారు. ఆయన గాంధీభవన్ లో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. కొందరు ఎమ్మెల్యేలకు డీసీసీలకు సహకరించడం లేదనే ఫిర్యాదులు వచ్చాయని, ఈ అంశంపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సీరియస్ గా ఉన్నట్లు పీసీసీ చీఫ్ చెప్పారు.

## అమిత్ షాతో
# సీఎం రేవంత్ భేటీ

- లొంగిపోయిన మావోయిస్టుల గురించి చర్చలు
- సీఎం రేవంత్ రెడ్డి వెంట డీజీపీ, ఐఎస్బి ఐజీ సుమతి, ఇంటెలిజెన్సీ ఐజీ విజయకుమార్
- అజ్ఞాతంలో ఉన్న గణపతి గురించి సైతం చర్చించే అవకాశం



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యూఢిల్లీ పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. బుధవారం రాత్రి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అందుకోసం అమిత్ షా కార్యాలయానికి ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ట్యాక్స్ కలెక్షన్పై
# ఫుల్ ఫోకస్

- కోర్ అర్బన్ రీజియన్లోని జనాభాకు తగ్గ వసూళ్లు
- జీహెచ్ఎంసీలో విలీనంతో ట్యాక్స్ కలెక్షన్ రూ. 3 వేల కోట్లు టార్గెట్ ఇప్పటి వరకు మూడు కార్పొరేషన్ల పరిధిలో దాదాపు రూ.2 వేల కోట్ల వరకు ట్యాక్స్ వసూలు




కోర్ అర్బన్ రీజియన్ లోని సుమారు కోటి 40 లక్షల మంది జనాభా కు అవసరాలకు తగిన అభివృద్ధితో పాటు పౌర, అత్యవసర సేవలందించే మూడు మున్సిపల్ కార్పొరేషన్లకు ప్రధాన ఆర్థికవనరుల్లో ఒకటైన ప్రాపర్టీ ట్యాక్స్ కలెక్షన్పై మూడు కార్పొరేషన్ లోని అధికారులు బుధవారం నుంచి ఫుల్ ఫోకస్ పెట్టనున్నారు.

# సంపాదకీయం

## రైతాంగంపై 'పారాక్వాట్' కాటు!




కరీంనగర్ జిల్లాకు చెందిన మహేష్‌రెడ్డి అనే వైద్యునికి ఇటీవల ఒక హృదయవిదారకమైన ఘటన ఎదురైంది. పాతికేళ్ళ మహిళా రైతు భర్తతో గొడవపడి క్షణికావేశంలో గడ్డిమందు తాగింది. సమీప...

కరీంనగర్ జిల్లాకు చెందిన మహేష్‌రెడ్డి అనే వైద్యునికి ఇటీవల ఒక హృదయవిదారకమైన ఘటన ఎదురైంది. పాతికేళ్ళ మహిళా రైతు భర్తతో గొడవపడి క్షణికావేశంలో గడ్డిమందు తాగింది. సమీప బంధువులు ఆమెను వెంటనే మహేష్‌రెడ్డి వద్దకు తీసుకువచ్చారు. గడ్డి మందు తాగేటప్పుడు ఆ మహిళ ఆలోచన ఎలా ఉందో గానీ, డాక్టర్ దగ్గరకు వచ్చేసరికి, 'సార్ నేను లేకుంటే నా ఇద్దరు పిల్లలు ఏమైపోతారు! దండం పెడుతాను, కాపాడండి', అని బోరున ఏడుస్తూ ప్రాధేయపడిందట! పాపం, డాక్టర్ మాత్రం ఏం చేస్తాడు? ఆమె తాగింది మామూలు గడ్డి మందు కాదు, విరుగుడు లేని విషం మందు 'పారాక్వాట్'. తెలంగాణలోని ప్రతి జిల్లాలో నెలకు 10 నుంచి 20 మంది ఈ గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకుంటున్నారని, ఆత్మహత్యకు పాల్పడుతున్నవారిలో 80శాతం మంది ఈ మందే తాగుతున్నారని నా అధ్యయనంలో తేలింది.పారాక్వాట్, గ్లైఫోసెట్, పెండిమిథాలిన్... ఇవన్నీ గడ్డిమందులు. పంటలోని కలుపు మొక్కలను నాశనం చేయడానికి ఉపయోగించే శక్తివంతమైన రసాయనాలు. ఇవి ఒడ్ల మీద ఉన్న గడ్డిని, పంటల్లో కలుపు మొక్కలను వేగంగా చంపేస్తాయి. లేదా కలుపు మొత్తం ఎండిపోయేలా చేస్తాయి. సులభంగా దొరకడం, కూలీల అవసరం లేకుండా ఒక్కరే పిచికారీ చేసే అవకాశం ఉండటంతో రైతులు కలుపు నివారణకు ఈ గడ్డిమందులను ఇటీవల ఎక్కువ వాడుతున్నారు. అయితే ఈ మందుల ప్రభావం ఆ కలుపు మొక్కలపైనే కాకుండా మనుషులపైన, పర్యావరణంపైన తీవ్రంగా ఉంటున్నది. ఈ విషయమై రైతుల్లో అవగాహన లోపించింది.

కలుపు నివారణ త్వరగా అయిపోతుందన్న ఉద్దేశంతో రైతులు వాడుతున్న ఈ గడ్డి మందులు మట్టిలో ఎక్కువ కాలం అలాగే ఉండిపోతాయి. ఫలితంగా భూమి సారం దెబ్బతింటున్నది. నేల చచ్చుబడి దిగుబడి తగ్గిపోతుంది. దీర్ఘకాలంలో పంటలకు పనికిరాకుండా పోతుంది. ఇక, వర్షాలు పడినప్పుడు పంటపొలాల్లోని వరద నీళ్లు వెళ్లి చెరువులో కలిసి ఆ నీళ్లు, తద్వారా భూగర్భ జలాలు కలుషితం అవుతాయి. రైతులు ఈ మందులను వాడేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రాణాలకే ప్రమాదం. ఇక్కడ మరో అత్యంత కీలకమైన, ఆందోళనకరమైన అంశం ఏమిటంటే ఆత్మహత్య చేసుకోవాలనుకునేవారు ఈ గడ్డి మందులను ఒక సాధనంగా వాడటం. ముఖ్యంగా పారాక్వాట్ సులభంగా లభ్యం కావడమే కాదు, అత్యంత విషపూరితమైనది కూడా కావడంతో, క్షణికావేశంలో దీనిని సేవించిన వారిని వైద్యులు ప్రాణాపాయం నుంచి తప్పించడం అసాధ్యంగా మారుతోంది.

పారాక్వాట్‌ను ఒక స్పూన్ మోతాదులో మింగినా మరణం సంభవించే అవకాశం ఉన్నది. దీనికి ఎటువంటి విరుగుడు లేదు. ఈ మందు శరీరంలోకి వెళ్ళిన వెంటనే ఊపిరితిత్తులను, మూత్రపిండాలను, కాలేయాన్ని పూర్తిగా దెబ్బతీస్తుంది. శ్వాస కష్టంగా మారి బాధితుడు అత్యంత వేదనతో మరణిస్తాడు. పొలాల్లో మందు చల్లే సమయంలో ఇది చర్మం ద్వారా లేదా శ్వాస ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుంది. రక్షణ కవచాలు లేకుండా దీనిని వాడటం వల్ల దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు, చర్మం కాలిపోవడం, గోర్లు రాలిపోవడం, కంటిచూపు మందగించడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. అనేక అంతర్జాతీయ పరిశోధనల ప్రకారం, పారాక్వాట్‌కు గురైన వ్యక్తుల్లో పార్కిన్సన్స్ వ్యాధి వచ్చే అవకాశం అధిక శాతం ఎక్కువగా ఉంటుందని తేలింది. అందుకే ఇప్పటికే 70కి పైగా దేశాల్లో దీనిపై నిషేధం విధించారు.

భారతదేశంలో రసాయన కలుపు మందులు రాకముందు, మన రైతులు ప్రకృతితో ముడిపడి ఉన్న పర్యావరణహితమైన పద్ధతులను అనుసరించేవారు. ఈ పద్ధతులు కేవలం కలుపును నివారించడమే గాక, భూసారాన్ని పెంచడానికి కూడా దోహదపడేవి. కూలీల సహాయంతో నేరుగా కలుపు మొక్కలను వేర్లతో సహా పీకివేయడం ఖర్చుతో కూడుకున్నదైనా, ప్రధాన పంటకు ఎటువంటి నష్టం కలగకుండా చేస్తుంది. ఎడ్ల సహాయంతో లేదా చిన్న నాగళ్లతో వరుసల మధ్య ఉన్న కలుపును దున్నడం వల్ల నేల గుల్లబారి వేర్లకు గాలి అంది బలంగా పంట బాగా పెరిగేది. అంతర పంటలు, పంట మార్పిడి, మల్చింగ్.. ఇలా ఎన్నో సహజసిద్ధమైన కలుపు నివారణ పద్ధతులున్నాయి. వీటిద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధి లభించేది. అయితే వ్యవసాయంలో యాంత్రీకరణ పెరగడంతో క్రమంగా ఇది తగ్గిపోయింది. ఒకప్పుడు పొలాల్లో ఒడ్ల మీద ఉన్న గడ్డిని పశువుల మేతకోసం కోసుకువెళ్లేవారు. ఇప్పుడు రైతుల దగ్గర పశువులు లేవు. గడ్డి అవసరం లేదు. కూలీలు దొరకట్లేదు. అందుకే కలుపు కనిపించిందంటే చాలు రైతులు గడ్డి మందులను ఆశ్రయిస్తున్నారు.

గడ్డి మందులపై పర్యావరణవేత్తలు, ఆరోగ్య శాస్త్రవేత్తలు చాలాకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీటివల్ల పంట ఉత్పత్తులు కూడా విషపూరితమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తూ వస్తున్నారు. గ్లైఫోసెట్ ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా అమ్ముడయ్యే గడ్డి మందు. ప్రపంచ ఆరోగ్య సంస్థ దీనిని 'క్యాన్సర్ కారకం కావచ్చు' అని గతంలోనే ప్రకటించింది. దీంతో, భారతదేశంలో దీని వాడకంపై ఆంక్షలు విధించారు. పెండిమెథాలిన్ అనే గడ్డి మందు విత్తనాలు మొలకెత్తక ముందే కలుపును నివారించడానికి దీనిని వాడుతుంటారు. ఇది జలచరాలకు (చేపలు, కప్పలు, వానపాములు) అత్యంత విషపూరితమైనది. పొలాల్లో ఇబ్బడి ముబ్బడిగా దీన్ని చల్లడం వల్ల నేలలోని సూక్ష్మజీవులు చనిపోయి భూసారం దెబ్బతింటుంది.

కేంద్ర ప్రభుత్వం 2020లో ఒక ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేస్తూ, పారాక్వాట్‌తో సహా మొత్తం 27 రకాల పురుగుల మందులను, గడ్డి మందులను నిషేధించాలని ప్రతిపాదించింది. కానీ, వేటిపైనా పూర్తి నిషేధం లేదు. అయితే, తెలంగాణలో గ్లైఫోసెట్ వాడకంపై అప్రకటిత నిషేధం/ కఠిన నియంత్రణ ఉంది. కానీ, పారాక్వాట్ సులభంగా దొరుకుతోంది. అభివృద్ధి చెందిన దేశాలు పారాక్వాట్‌ను నిషేధిస్తున్న తరుణంలో, భారతదేశంలో దీనిని కొనసాగించడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటమే. ఆహార భద్రత ఎంత ముఖ్యమో, పౌరుల ఆరోగ్య భద్రత కూడా అంతే ముఖ్యం. ప్రభుత్వం తక్షణమే స్పందించి పారాక్వాట్ ఉత్పత్తి, విక్రయం, వాడకంపై పూర్తిస్థాయి నిషేధం విధించాలి. అదే సమయంలో రైతులకు సహజసిద్ధ కలుపు నివారణ పద్ధతులపై అవగాహన కల్పించాలి.

# 12 ఏళ్లకోసారి వచ్చే మహా ఘట్టం

**- ఇంద్రకీలాద్రిపై 'మహా కుంభాభిషేకం'**
**- విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో అద్భుత ఆధ్యాత్మిక ఘట్టం**
**- రేపటి నుండి 8 వరకు వేడుకలు**
**- విచ్చేయనున్న కంచి కామకోటి పీఠాధిపతి**
**- ముఖ్యమంత్రి, మంత్రులకు ప్రత్యేక ఆహ్వానాలు**

బెజవాడ దుర్గమ్మ ఆలయం ఒక అద్భుతమైన ఆధ్యాత్మిక ఘట్టానికి వేదిక కాబోతోంది. అదే 'మహా కుంభాభిషేకం'. ఇది ప్రతి ఏటా వచ్చే పండుగ కాదు. పన్నెండేళ్లకు (పుష్కర కాలం) ఒకసారి మాత్రమే వచ్చే అత్యంత, పవిత్రమైన క్రతువు. ఆగమ శాస్త్రోక్తంగా ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఇంద్రకీలాద్రిపై ఈ మహా యజ్ఞం కన్నుల పండువగా జరగనుంది. ఈ ఉత్సవం కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, కనకదుర్గమ్మ ఆలయానికి ఒక 'పునర్జన్మ లాంటిది. దైవిక శక్తిని తిరిగి మేల్కొలిపి, ఆలయానికి పునర్జీవం పోసే ఈ మహా కుంభాభిషేక వేడుకల కోసం ఇంద్రకీలాద్రి సర్వాంగ సుందరంగా సిద్ధమైంది.12 ఏళ్లకు ఒకసారే ఎందుకు? : మహా కుంభాభిషేకానికి హిందూ ధర్మంలో, ఆగమ శాస్త్రాల్లో ఎంతో విశిష్టత ఉంది. దేవాలయాల్లో ప్రతిష్ఠించిన మూలవిరాట్ (విగ్రహాలు) ఎంతో శక్తివంతమైనవి. అయితే నిత్యం జరిగే పూజలు, అభిషేకాలు, లక్షలాది మంది భక్తుల తాకిడి వల్ల కాలక్రమేణా ఆ విగ్రహాలు తమ దైవిక శక్తిని కొంతమేర కోల్పోతాయని శాస్త్రాలు చెబుతున్నాయి. సరిగ్గా 12 ఏళ్లకు ఒకసారి ఆ దైవిక శక్తిని, చైతన్యాన్ని తిరిగి విగ్రహాల్లోకి నింపే పవిత్ర ప్రక్రియే ఈ 'కుంభాభిషేకం'. మన శరీరానికి ధ్యానం ఎంత అవసరమో, ప్రాణశక్తిని నిలపడానికి ఆలయానికి ఈ క్రతువు అంతే ప్రాణాధారం అని వేద పండితులు వివరిస్తున్నారు. ప్రకృతిని శుద్ధి చేసే మహా యజ్ఞం : ఈ మూడు రోజుల పాటు ఇంద్రకీలాద్రిపై ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగనున్నాయి. యజ్ఞం చేయడం ద్వారా గాలిని శుద్ధి చేస్తారు. హోమం ద్వారా అగ్నిని పవిత్రం చేస్తారు. మంత్రోచ్చారణల ద్వారా ఆకాశాన్ని (శూన్యాన్ని) శుద్ధి చేస్తారు. ఇలా చేయడం వల్ల ఆలయ పరిసరాల్లో ఉన్న ప్రతికూల శక్తులన్నీ తొలగిపోయి, సానుకూల శక్తి వెల్లివిరుస్తుంది. ఈ ఘట్టం ఈనెల 6వ తేదీ ఉదయం నుంచి అధికారికంగా ప్రారంభమవుతుంది. తొలిరోజు విఘ్నేశ్వరుడికి విశేష పూజలు చేస్తారు. అనంతరం పుణ్యాహవచనం, దీక్షాధారణ చేపడతారు. అంకురార్పణ, అగ్ని ప్రతిష్ఠాపనతో యజ్ఞశాల కార్యక్రమాలు శాస్త్రోక్తం గా మొదలవుతాయి. దేశంలోని పుణ్య నదుల నుంచి, సప్త సముద్రాల నుంచి సేకరించిన పవిత్ర జలాలతో అమ్మవారికి మంత్రమయ తర్పణాలు అర్పిస్తారు. మార్చి 8న ప్రధాన ఘట్టం : ఈ కుంభాభిషేక మహోత్సవంలో ప్రధానమైన ఘట్టం మార్చి 8వ తేదీన జరగనుంది. ఆ రోజు ఉదయం 9:34 గంటలకు దివ్యమైన మేష లగ్నంలో ఈ మహా క్రతువు జరుగుతుంది. ఆలయ విమాన గోపురంపై ఉన్న 'బంగారు కలశానికి' పండితులు మహా కుంభాభిషేకం నిర్వహిస్తారు. కుంభాభిషేక సమయంలో గర్భాలయంలోని అమ్మవారి దైవ శక్తిని పండితులు తాత్కాలికంగా ఆ కలశాల్లోకి ఆవాహన చేస్తారు. అందుకే ఆ కలశానికి చేసే అభిషేకాన్ని కళ్లారా వీక్షించడం ఎన్నో జన్మల పుణ్యఫలంగా భక్తులు భావిస్తారు. కుంభాభిషేకం నేపథ్యంలో దుర్గగుడి పాలకమండలి భారీ ఏర్పాట్లు చేసింది. భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సర్వ సన్నద్ధం అయ్యారు. ఈ వేడుకకు కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి విచ్చేస్తున్నారు. ఆయన చేతులు మీదుగా భక్తులకు అనుగ్రహ భాషణం జరగనుంది. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర ప్రముఖులకు ఆలయ అధికారులు స్వయంగా వెళ్లి ఆహ్వాన పత్రికలు అందజేశారు.

ఫోటో నెంబర్ 992 : కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నాం : బొర్రా రాధాకృష్ణ గాంధీ, దుర్గగుడి పాలకమండలి ఛైర్మన్ "రాష్ట్ర ప్రభుత్వ సలహాలు, సూచనల మేరకు 12 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ మహా కుంభాభిషేకం కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నాం. సీనియర్ అర్చక స్వాములు, ప్రముఖ పీఠాధిపతులు, వేద పండితుల సమక్షంలో ఈ పవిత్ర కార్యక్రమం జరుగుతుంది. ఈ మూడు రోజుల్లో సుమారు లక్ష నుంచి లక్షన్నర మంది భక్తులు ఇంద్రకీలాద్రికి వస్తారని అంచనా వేస్తున్నాం. ఆ రద్దీకి తగ్గట్టుగా ఏర్పాట్లు చేశాం. భక్తులు కుంభాభిషేక కార్యక్రమాన్ని ఎక్కడినుంచైనా సౌకర్యవంతంగా వీక్షించడానికి వీలుగా కొండపై, కింద భారీ ఎల్ఎస్ఈడీ తెరలు ఏర్పాటు చేస్తున్నాం. ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఫోటో నెంబర్ 993 : ముందస్తు చర్యలు తీసుకున్నాం.– వీకే శ్రీనానాయక్, దుర్గగుడి కార్యనిర్వహణ అధికారి

"కంచి పీఠాధిపతి శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరగబోతోంది. ఇది 'మినీ దసరా' ఉత్సవాల్లాగే ఉండబోతోంది. భక్తులకు ఏ చిన్న ఇబ్బంది కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నాం. కనకదుర్గా నగర్ నుంచి, అలాగే ఘాట్ రోడ్డు వైపు నుంచి భక్తుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశాం. వృద్ధులకు, విభిన్న ప్రతిభావంతులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రత్యేక దర్శన ఏర్పాట్లు ఉన్నాయి. రద్దీని నియంత్రించేందుకు దాదాపు 1000 నుంచి 1500 మంది పోలీసు సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశాం. భక్తులకు లడ్డూ ప్రసాదం కొరత రాకుండా చేస్తామన్నారు.

# ట్యాక్స్ కలెక్షన్పై ఫుల్ ఫోకస్..

**- కోర్ అర్బన్ రీజియన్లోని జనాభాకు తగ్గ వసూళ్లు**
**- జీహెచ్ఎంసీలో విలీనంతో ట్యాక్స్ కలెక్షన్ రూ. 3 వేల కోట్లు టార్గెట్**
**- ఇప్పటి వరకు మూడు కార్పొరేషన్ల పరిధిలో దాదాపు రూ.2 వేల కోట్ల వరకు ట్యాక్స్ వసూలు**

హైదరాబాద్ః కోర్ అర్బన్ రీజియన్ లోని సుమారు కోటి 40 లక్షల మంది జనాభా కు అవసరాలకు తగిన అభివృద్ధితో పాటు పౌర, అత్యవసర సేవలందించే మూడు మున్సిపల్ కార్పొరేషన్లకు ప్రధాన ఆర్థిక వనరుల్లో ఒకటైన ప్రాపర్టీ ట్యాక్స్ కలెక్షన్పై మూడు కార్పొరేషన్ లోని అధికారులు బుధవారం నుంచి ఫుల్ ఫోకస్ పెట్టనున్నారు. ఇప్పటి వరకు జరిగిన ట్యాక్స్ కలెక్షన్లలో భాగంగా సైబరాబాద్ పేరుకు తగ్గట్టుగా కలెక్షన్ జరిగింది. మూడు కార్పొరేషన్లగా విభజించకముందు తొలుత రూ. 2200 కోట్ల ప్రాపర్టీ ట్యాక్స్ ను అధికారులు టార్గెట్ గా పెట్టుకోగా, నవంబర్ 25 తర్వాత కోర్ అర్బన్ రీజియన్ లోని 27 పట్టణ స్థానిక సంస్థలను జీహెచ్ఎంసీలో విలీనం చేయటంతో ట్యాక్స్ కలెక్షన్ ను రూ.3 వేల కోట్లుగా నిర్ణయించారు.రూ.2 వేల కోట్ల వరకు ట్యాక్స్ వసూలు : పాత జీహెచ్ఎంసీ పరిధిలో సుమారు 19.5 లక్షల ప్రాపర్టీ ట్యాక్స్ ఇండెక్స్ నెంబర్లు (పీటీఐఎన్ ) ఉండగా, పట్టణ స్థానిక సంస్థల విలీనంతో పీటీఐఎన్ ల సంఖ్య అదనంగా మూడున్నర లక్షల వరకు పెరిగి, మూడు కార్పొరేషన్ల పరిధిలో పీటీఐఎన్ ల సంఖ్య సుమారు 23 లక్షలకు పెరిగినట్లు తెలిసింది. ఇప్పటి వరకు మూడు కార్పొరేషన్ల పరిధిలో దాదాపు రూ.2 వేల కోట్ల వరకు ట్యాక్స్ వసూలు కాగా, వీటిలో రూ.815 కోట్ల కలెక్షన్ తో సైబరాబాద్ మొదటి స్థానంలో ఉండగా, రూ.750 కోట్లతో జీహెచ్ఎంసీ రెండో స్థానంలో ఉండగా, రూ. 435 కోట్లతో మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ మూడో స్థానంలో ఉన్నట్లు అధికారులు వెల్లడించిన గణాంకాలు చెబుతున్నాయి. రూ.750 కోట్లు వసూలు : పాత జీహెచ్ఎంసీ పరిధిలో సుమారు 19.5 లక్షల ప్రాపర్టీ ట్యాక్స్ ఇండెక్స్ నెంబర్లు (పీటీఐఎన్ ) ఉండగా, పట్టణ స్థానిక సంస్థల విలీనంతో పీటీఐఎన్ ల సంఖ్య అదనంగా మూడున్నర లక్షల వరకు పెరిగి, మూడు కార్పొరేషన్ల పరిధిలో పీటీఐఎన్ ల సంఖ్య సుమారు 23 లక్షలకు పెరిగినట్లు తెలిసింది. వీటిలో 11 పీటీఐఎన్ లు జీహెచ్ఎంసీ పరిధిలోకి రాగా, వీటి ద్వారా ఈ నెలాఖరు కల్లా సుమారు రూ.1100 కోట్ల ట్యాక్స్ కలెక్షన్ చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటి వరకు రూ.750 కోట్లు వసూలు కాగా, ఈ ఒక్క కార్పొరేషన్ పెట్టుకున్న టార్గెట్ ను చేరేందుకు రానున్న 25 రోజుల్లో దాదాపు రూ.350 కోట్లను వసూలు చేయాల్సి ఉంది. సైబరాబాద్, మల్కాజ్ గిరి కార్పొరేషన్లను కలుపుని ఈ నెలాఖరు కల్లా మరో రూ. వెయ్యి కోట్లను వసూలు చేయాలన్న టార్గెట్ ఉంది. ఉచ్చు బిగించనున్నారా? : ఒక వేపు అప్పులతో సంక్షోభం మరో వైపు ఆదాయ మార్గాలు తగ్గిపోవటంతో జీహెచ్ఎంసీ ప్రాపర్టీ ట్యాక్స్ వసూలు చేసుకునేందుకు ఉచ్చు బిగించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ముఖ్యంగా ఏళ్ల నుంచి పన్ను చెల్లించని మొండి బకాయిదారులను గుర్తించి ఇప్పటికే వారికి రెండో నోటీసులు జారీ చేశారు. మరోసారి రెడ్ నోటీసులు జారీ చేసి వసూళ్ల కోసం ఫీల్డు లెవెల్ కు వెళ్లేందుకు జోనల్, డిప్యూటీ కమిషనర్లు కూడా వ్యూహం సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. మూడోసారి రెడ్ నోటీసు జారీ చేసిన తర్వాత మూడు నుంచి అయిదు రోజుల గడువు విధించి, ఆ తర్వాత కూడా చెల్లించని పక్షంలో నేరుగా ప్రాపర్టీ వద్దకు వెళ్లి, సీజ్ చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది.

# మోడీతోనే బీసీలకు న్యాయం

**- చరిత్రలో ఏ పార్టీ ప్రభుత్వం కులగణన చేయలేదు**
**- ఆ ఘనత మోడికే దక్కుతుంది**
**- మోడీ నాయకత్వంతోనే చట్ట సభలలో రిజర్వేషన్లు సాధిస్తాం**
**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య**

బి.సి లకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంఘం అధ్యకులు ఆర్. కృష్ణయ్య తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తొలిసారిగా జనగణనలో కులగణన చేపడుతుంది. ఇది దేశచరిత్రలో రికార్డు, 76 సంవత్సరాల చరిత్రలో ఈ పార్టీ కూడా కులగణన చేయలేదు. కులగణన తర్వాత బి.సి.లకు అన్ని రంగాలలో ముఖ్యంగా ఆర్థిక, రాజకీయ, సామజిక, విద్యా, ఉద్యోగ రంగాలలో జనాభా ప్రకారం వాటా లభిస్తుంది. అన్ని కోణాలలో కులగణన తర్వాత సమాజంలో విప్లవాత్మక మైన మార్పు వస్తుందన్నారు.75 కోట్లకు పైగా ఉన్న బీసీ వర్గాల చిరకాల కులగణన డిమాండ్ను కేంద్రం గౌరవించినట్లుగా ఆయన పేర్కొన్నారు. 1931లో బ్రిటిష్ ప్రభుత్వం తీసిన లెక్కల తరువాత నరేంద్ర మోడి ప్రభుత్వం సాహసిపోతా నిర్ణయం తీసుకుందని ప్రశంసించారు. ఇది చరిత్ర యన్నారు. కుల గణన తర్వాత బీసీలకు చట్టసభలలో 50% రిజర్వేషన్లు, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలు కూడా తీసుకుంటారని కృష్ణయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీల ఆశలకు ఆశయాలకు అలాగే డిమాండ్లకు అనుగుణంగా ప్రధానమంత్రి నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బి.సి.లు అన్ని రంగాలలో అభివృద్ధి మోడీ ద్వారానే జరుగుతుందన్నారు. బీసీలకు రిజర్వేషన్లను జనాభా గ్రూపులుగా వర్గీకరణ చేయడానికి జస్టిస్ రోహిణి అధ్యక్షతన కమిటీ నియమించారు ఆ రిపోర్ట్ ప్రకారం గ్రూపులు చేస్తున్నారు అలాగే ప్రత్యేక సంక్షేమ పథకాల రూపకల్పన, అవసరమైన బడ్జెటు కేటాయింపు, కార్యాచరణ ప్రణాళిక అమలులో ముందడుగు వంటివాటికి మార్గం సుస్పష్టం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థలలో బి.సి రిజర్వేషన్ల స్థానాలను పెంచి కేటాయించడానికి ఉపయోగపడుతుంది.బీజేపీ పార్టీ బి.సి వర్గానికి చెందిన నరేంద్ర మోడీనే ప్రధాన మంత్రిగా చేసారు. అంతే కాదు 27 మంది మంత్రులను, నలుగురు గవర్నర్లను చేసారు. అలాగే ఒక గిరిజన మహిళను రాష్ట్రపతి చేసారు. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గా ఒక దళితున్ని చేశారు. మొత్తం దేశంలో యున్న ఉన్నత పదవులన్నీ దీజ/నిజను లాకి ఇచ్చారు. గతం ఆ పార్టీ అయిన ఇలా ఇచ్చారా! అని ప్రశ్నించారు. ఇది సామాజిక న్యాయ చరిత్రలో ముందడుగుయని వ్యాఖ్యానించారు. దీనితో బి.సి.ల లెక్కలు పక్కగా ఖచ్చితమైన సంఖ్య తెలుపుతారు. అప్పుడే అన్ని రంగాలలో వాటా లభిస్తుంది.ఈ సమావేశంలో ఈ క్రింది తీర్మానాలు ఆమోదించారు. పార్లమెంట్ లో బి సి బిల్లు పెట్టి అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలి.కేంద్రం లో బి.సి లకు ప్రతేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసి 2 లక్షల కోట్లతో ప్రతేక అభివృద్ధి పథకం ప్రకటించాలి. బి సి ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 50 శాతం పెంచాలి. బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. ఈ మేరకు రాజ్యాంగాన్ని సవరించాలి.

# ఒకప్పుడు గురువు అంటే భయభక్తులు ఉండేవి, కానీ నేడు పరిస్థితి ఆందోళనకరంగా మారింది.

**- గురుబ్రహ్మ గురువిష్ణు గురుదేవో మహేశ్వర అన్నారు పెద్దలు**

మే కార్తి దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇంచార్జ్ తాళ్ల రవీందర్ రెడ్డి మర్చి 5

విద్యార్థులు క్రమశిక్షణ తప్పడం, ఉపాధ్యాయులపైనే దాడులకు దిగడం సమాజం ఎటు వెళ్తోందో అన్న ప్రశ్నను రేకెత్తిస్తోంది. ఎన్టీఆర్ జిల్లా వీరవల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన ఈ ఘటన నిజంగా కలచివేసేలా ఉంది.పాఠశాలల్లో "కౌన్సెలింగ్" విధిగా ఉండాలి పరీక్షల ఒత్తిడి లేదా వ్యక్తిగత కారణాలతో విద్యార్థులు కోపానికి లోనవుతుంటారు. ప్రతి పాఠశాలలో ఒక ప్రొఫెషనల్ కౌన్సెలర్ ఉండాలి. విద్యార్థుల మానసిక స్థితిని గమనించి వారికి ఎప్పటికప్పుడు ధైర్యం, క్రమశిక్షణ నేర్పాలి. 2. ఉపాధ్యాయులకు రక్షణ - స్పష్టమైన చట్టాలు అధికారుల నుండి లేదా విద్యార్థుల నుండి ఉపాధ్యాయులు వేధింపులకు గురైనప్పుడు వారికి అండగా నిలిచే "టీచర్ ప్రొటెక్షన్ యాక్ట్" లాంటి కఠిన నిబంధనలు ఉండాలి. ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించే వ్యవస్థ ఉండాలి. 3. తల్లిదండ్రుల బాధ్యత పిల్లలు ఇంట్లో ఎలా ఉంటున్నారు, బయట ఎవరితో తిరుగుతున్నారు అనేది తల్లిదండ్రులు గమనించాలి. "నా కొడుకును కొడతావా?" అని టీచర్‌తో గొడవకు వెళ్లే బదులు, "మా వాడు ఎందుకు ఇలా ప్రవర్తించాడు" అని విశ్లేషించుకోవాలి. బడిలో టీచర్, ఇంట్లో తల్లిదండ్రులు సమన్వయంతో ఉంటేనే విద్యార్థి దారిలోకి వస్తాడు. 4. అధికారుల



వేధింపులు తగ్గాలి 2026 నాటి పరిస్థితుల్లో మీరు అన్నట్లు యాప్‌లు, అటెండెన్స్, ర్యాంకుల ఒత్తిడితో టీచర్లు నలిగిపోతున్నారు. అధికారుల లక్ష్యం కేవలం ఫలితాలు మాత్రమే కాకుండా, టీచర్లు ప్రశాంతంగా బోధించే వాతావరణాన్ని కల్పించడం మీద కూడా ఉండాలి 5.క్రమశిక్షణా చర్యలు ఉపాధ్యాయుడిపై చేయి చేసుకున్న విద్యార్థి విషయంలో ఎలాంటి మొహమాటం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. లేదంటే ఇది మిగిలిన వారికి కూడా అలవాటుగా మారుతుంది. పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థి అయినా సరే, తప్పు చేస్తే శిక్ష పడాల్సిందే.ముఖ్య గమనిక: గురువుకి ఇచ్చే గౌరవం కేవలం ఆ వ్యక్తికి ఇచ్చేది కాదు, అది మనం నేర్చుకునే విద్యకు ఇచ్చే గౌరవం. ఈ విలువలు మళ్ళీ బడిలో ప్రాణం పోసుకోవాలి.గురువులకి గౌరవ మర్యాద ఇవ్వండి భవిష్యత్తు తరాలకి గురువు గొప్పతనం తెలియాలి

# విద్యార్థినులు,మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలి






**- సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దు**

**- ర్యాగింగ్,ఇవిటీజింగ్,పోక్సో యాక్ట్ /లైంగిక వేధింపులపై అవగాహన కార్యక్రమాలు**

మేకార్తి దినపత్రిక, మార్చ్ 05 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

మహిళలను వేధిస్తున్న పోకిరీలపై ఫిబ్రవరి నెలలో 04 కేసులు,06 పెట్టి కేసులు నమోదు మహిళలు,విద్యార్థినిలు వేధింపులకు గురైతే షీ టీమ్ నెంబర్ 8712656425 కు పిర్యాదు చేసినచో చట్టపరమైన చర్యలు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే విద్యార్థినులు,మహిళలు వేధింపులకు గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు.జిల్లాలో షీ టీమ్ బృందం ద్యాసంస్థల్లో,మహిళలు పని చేసే ప్రదేశాల్లో ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ మహిళ చట్టలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.ఫిబ్రవరి నెలలో షీ టీమ్ కు వచ్చిన ఫిర్యాదులలో 04 ఖీ×=లు,06 పెట్టి కేసులు నమోదు చేసి మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న వారిని గుర్తించి వారియెక్క తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ. విద్యార్థినులు,మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం కి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని,ముఖ్యంగా సామాజిక మాద్యమాల్లో పరిచమయమ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు.మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని,మరేక్కడైన లైంగిక వేధింపులకు గురౌవుతున్న,ర్యాగింగ్ లాంటి వేధింపులకు గురౌవుతున్న మహిళలు,విధ్యార్థునులు,బాలికలు మౌనంగా ఉండకుండా, ధైర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు.ఎవరైనా ఆకతయులు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యాసంస్థలల్లోఎవరైనా వేధించిన,రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనేజిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్పీ గారు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి

**- కొమురవెల్లిలో సారథుల కళా ప్రదర్శన**

మేకార్తి దినపత్రిక మార్చి 5 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని కొమురవెల్లి సర్పంచ్ గొల్లపల్లి పద్మ ఆంజనేయులు గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు

కొమురవెల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి బీజ్జురి రవికుమార్ తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో సాంస్కృతిక సారధి కళాబృందం రోడ్డు భద్రత నియమాలపై గంజాయి నియంత్రణ పై సైబర్ నేరాలపై కళాకారులు ఆట పాటల ద్వారా ప్రజలను చైతన్య పరచగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గ్రామ



సర్పంచ్ గొల్లపల్లి పద్మ ఆంజనేయులు హాజరై మాట్లాడుతూ సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని యువత సోషల్ మీడియా పట్ల అప్రమత్తం ఉండాలని ఆన్ లైన్ గేమ్ లు బెట్టింగ్ లకు అలవాటు పడి యువత జీవితాలు నాశనం చేసుకోవద్దని చెడు అలవాట్లకు కుటుంబాలను రోడ్డున పడవేయవద్దని కోరారు .

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని మద్యం సేవించి వాహనం నడపరాదని ప్రతి ఒక్కరు హెల్మెట్ వాడాలని సూచించారు, యువత గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడొద్దని,శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే పోలీస్ టోల్ ఫ్రీ నెంబర్ 100 కు ఫోన్ చేయాలని తల్లిదండ్రులు వారి పిల్లలకు బాధ్యత నేర్పించాలని గ్రామస్తుల అందరి సహకారంతో గ్రామ అభివృద్ధి చేస్తానని ప్రజలను కోరారు,ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కర్ణాకర్,గ్రామ ఉప సర్పంచ్ పోతుగంటి శ్రీనివాస్, వార్డు మెంబర్స్,మరియు తెలంగాణ సాంస్కృతిక సారధి టీం లీడర్,పిల్లిట్ల శ్యామ్ సుందర్,సారధి కవి గాయకులు పిన్నింటి రత్నం,సనువాల కనకయ్య,గెంటె హరిప్రసాద్,పన్నీరు శ్రీనివాస్,పిన్నింటి ప్రకాష్,ఎల్ల సిద్దులు,తండ బిక్షపతి, రాచపల్లి శైలజ తదితరులు ప్రజలకు అవగాహన కల్పించారు.

# రాజుపేట గ్రామంలో బోరు మోటర్ పంప్ సెట్ ప్రారంభం...



మేకార్తి దినపత్రిక మార్చి 5 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం రాజుపేట గ్రామంలో మంచినీటి సమస్య తీర్చేందుకు ఎంపీటీసీ నిధులతో సింగిల్ ఫేజు బోరు మోటర్ పంప్ సెట్ ను గురువారం రోజున రాజుపేట గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ లతో కలిసి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు ప్రారంభించారు, ఈ సందర్భంగా పర్ష హన్మాండ్లు మాట్లాడుతూ గ్రామంలోని నీటి ఎద్దడిని తాగునీటి సమస్యను తీర్చాలని సింగల్ ఫేస్ పంప్ సెట్ ను మంజూరు చేయాలని రాజుపేట గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఎంపీటీసీ నిధులతో ఈ బోరు మోటర్ పంప్ సెట్ ను మంజూరు చేయడం జరిగిందని పర్ష హన్మాండ్లు తెలిపారు, తాగునీటి సమస్య తీర్చేందుకు మంజూరు చేసి ప్రారంభించిన పర్ష స్నేహలత హన్మాండ్లు కు మహిళలు ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంకతి శిరీష నరేష్ ఉపసర్పంచ్ బండి రాజశేఖర్ ఏఎంసీ డైరెక్టర్ అల్లే రాజం వార్డు సభ్యులు దిడ్డి నవీన్, అల్లే సత్యం, ముడికే సురేష్ కాంగ్రెస్ నాయకులు దిద్ది నవీన్,అల్లే రాజయ్య,రాజు ,ముడికే బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# అయినాపూర్ లో స్వపరిపాలన దినోత్సవం.



మేకార్తి దినపత్రిక మార్చి 5 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జెడ్పిహెచ్ఎస్ అయినాపూర్ గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, బాధ్యత భావం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు ఉపాధ్యాయుల మరియు ఇతర బాధ్యతలను స్వీకరించి పాఠశాల నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు. విద్యార్థులు తరగతులు నిర్వహించడం క్రమశిక్షణ పాటించడం, కార్యక్రమాలను సమన్వయం చేయడం వంటి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఉపాధ్యాయులు స్వపరిపాలన అనేది ప్రజాస్వామ్యానికి పునాది విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు ఇలాంటి కార్యక్రమం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే. శ్రీనివాస్ రెడ్డి ఈనాటి ప్రధానోపాధ్యాయులుగా సిహెచ్ సాయి గౌతం, డీఈవోగా ఏ .రేవతి వ్యవహరించగా మిగతా ఉపాధ్యాయులు ఈనాటి కార్యక్రమం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ మల్లు గారి పద్మ ....



మేకార్తి దినపత్రిక మార్చి 5 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్లగంభీరావుపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం గంభీరావుపేట గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ సందర్శించి, వైద్యులు వైద్య సిబ్బంది ప్రజలకు అందించే సేవలను గురించి వివరంగా తెలుసుకుని ఆసుపత్రికి వచ్చే నిరుపేదలకు శ్రద్ధగా వైద్య సేవలు అందించాలని సిబ్బందిని కోరారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ పద్మ తెలుపగా, విద్యుత్ దీపాల కొరత సమస్యను వైద్య సిబ్బంది తెలుపగా వెంటనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నూతన పిహెచ్సి భవన నిర్మాణం ప్రారంభానికి అధికార ప్రభుత్వ ప్రతినిధులతో మాట్లాడుతున్నామని, త్వరలో ప్రారంభ కార్యక్రమం కు ప్రయత్నిస్తున్నామని, ప్రభుత్వ ఆసుపత్రి సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మల్లు గారి పద్మ కోరారు.

# వంటిమామిడి మార్కెట్ వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణ



మేకార్తి దినపత్రిక మార్చి 5 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేట పోలీస్ కమిషనర్ యస్. రష్మీ పెరుమాళ్, ఐ.పి.యస్ ఆదేశాల మేరకు, రాజీవ్ రహదారిపై ప్రయాణికులకు మరియు రైతులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ ఏసీపీ యం. సుమన్ కుమార్ ఆధ్వర్యంలో, వంటిమామిడి మార్కెట్ ప్రాంతంలో గజ్వేల్ ట్రాఫిక్, గజ్వేల్ రూరల్, గౌరారం మరియు ములుగు పోలీసులు సంయుక్తంగా ట్రాఫిక్ క్లియర్ చేశారు. రాజీవ్ రహదారిపై వాహనదారులకు, ముఖ్యంగా మార్కెట్‌కు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మరియు గజ్వేల్ రూరల్ సిఐలను ఏసీపీ సుమన్ కుమార్ ఆదేశించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ మాట్లాడుతూ రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నిలిపి, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సైలకు సూచించారు. రోడ్డు నియమాలు పాటించని వాహనదారులకు ఈ సందర్భంగా జరిమానాలు విధించారనీ తెలిపారు. ప్రతిరోజూ ట్రాఫిక్ జామ్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళికతో సిబ్బంది విధులు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి, గజ్వేల్ రూరల్ సిఐ రవి రాజు, ఎస్సైలు కరుణాకర్ రెడ్డి, దామోదర్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 7వ తేదీన న్యాయ నిర్మాణ్ భవన్ కు శంకుస్థాపన

**– అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తులు**

మేకార్తి దినపత్రిక, మార్చ్ 05 రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్

జిల్లా కేంద్రంలో నూతన న్యాయస్థాన భవన సముదాయానికి శ్రీకారం జరగనుంది. పెరిగిన జనాభా అవసరాలకు అనుగుణంగా రూపు దిద్దుకోనున్న న్యాయస్థాన భవనానికి ఈ




నెల 7 వ తేదీ శని వారం ఉదయం 10 గం.లకు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి నీరజ వెల్లడించారు.

రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, హైకోర్టు న్యాయమూర్తి కం జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాం జి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. వీరితోపాటు జస్టిస్ పి శ్యామ్ కోసి, జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ విజయ సేన్ రెడ్డి, జస్టిస్ వేణుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్, జస్టిస్ జె శ్రీనివాస్ రావు, జస్టిస్ నందికొండ నర్సింగరావు తదితరులు హాజరవుతున్నట్లు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జూపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. జిల్లాలో అధికార అనధికార ప్రముఖులు న్యాయవాదులు న్యాయస్థానం ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు

## వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా ప్రారంభమైన శివకళ్యాణ మహోత్సవాలు

మేకార్తి దినపత్రిక, మార్చ్ 05 రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్ రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శివకళ్యాణ మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మార్చి 05, 2026 నుండి మార్చి 09, 2026 వరకు ఐదు రోజుల పాటు ఈ మహోత్సవాలు నిర్వహించబడనున్నాయి.ఆలయ విస్తరణ పనుల నేపథ్యంలో ఈ ఉత్సవాలను ఆలయ అర్చకులు, వేద పండితులు ఏకాంతంగా నిర్వహిస్తున్నారు. మహోత్సవాల ప్రారంభ సందర్భంగా ఉదయం స్వస్తి పుణ్యాహవాచనం, అంకురార్పణ, దేవతా ఆహ్వానం, చండీ ప్రతిష్ఠ వంటి పూజా కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.ఈ మహోత్సవాలలో భాగంగా మార్చి 06, 2026 శుక్రవారం రోజున ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఆలయ పార్కింగ్ ప్రాంగణంలోని సుభాసన స్టేజ్ వద్ద ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికపై స్వామివారి శివకళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు.అలాగే ఆదివారం సాయంత్రం స్వామివారి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నారు. అనంతరం సోమవారం అవబృతం, ఏకాదశ ఆవరణ పూజలతో శివకళ్యాణ మహోత్సవాలు ముగియనున్నాయి.ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి యాగశాలను సందర్శించి అర్చకులు, వేద పండితులకు వర్ని సమర్పించారు.ద

## మెడికల్ రేపర్సెంటేటివ్ ఆత్మ హత్య






మే కార్తీ దినపత్రికహైదరాబాద్ మార్చి 5.విజయ్ మోహన్ రెడ్డి

సేల్స్ ఒత్తిడి తట్టుకోలేక అలంబిక్ ఫార్మా లో ఉద్యోగం చేస్తున్న అఖిలేష్ అనే వ్యక్తి ఇ రోజు ఆత్మహత్య చేసుకున్నాడు దీనికి కారణం ఆ కంపెనీ సేల్స్ ఒత్తిడి అని అతని సహా ఉద్యగులు టీలిపారు.అఖిలేష్ కుటుంబానికి నాయ్యం జరగలిని ఎల్బిబి నగర్ పోలిస్టేషన్ ఎదుటతోటి మెడికల్ రిపర్సెంటేటివ్స్ బైటయించరు.

## కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చెక్కులు పంపిణీ చేసిన ఆర్డీవో వెంకటేశ్వర్లు

మేకార్తి దినపత్రిక మార్చి 5 గంభీరావుపేట మండల రిపోర్టర్






రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని షాదీఖానాలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 46 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆర్డిఓ వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తహసిల్దార్ మారుతి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు,ఆయా గ్రామాల సర్పంచులు మల్లుగారి పద్మ,రాజ బోయిన అర్చన, లతిక, ఎల్లయ్య, ప్రశాంత్ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గూడెం గ్రామంలో గల అమ్మ అన్నపూర్ణ ఫౌండేషన్ నారి కీర్తి అవార్డు



మేకర్తి దినపత్రిక మార్చి 5:

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో వృద్ధుల ఆకలి ఆకలి తీర్చే సహుద్దేశం తో ఎంతోమంది వృద్ధులకు మేమున్నామంటూ గూడెం గ్రామ నారీమణులు అన్నం పెడుతూ సేవలందిస్తున్న వీరి సేవను గుర్తించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు 2026 లో భాగంగా తెలంగాణ భాష సంస్కృతి సౌజన్యంతో విశ్వ సాహితీ కళావేదిక హైదరాబాద్ రవీంద్రభారతిలో అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ కు నారీ కీర్తి అవార్డు ఇవ్వడం జరిగింది

## నవ దంపతులను ఆశీర్వదించిన జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి

మేకార్తి దినపత్రిక మార్చి 5 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.





ప్రముఖ సినీ నటులు విజయ్ దేవరకొండ – రష్మికల వివాహ రిసెప్షన్ వేడుకకు జనగామ శాసనసభ్యులు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరయ్యారు. హైదరాబాద్‌లో ఘనంగా జరిగిన ఈ వేడుకలో ఆయన నవ దంపతులకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

?ఈ సందర్భంగా డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. “సినీ రంగంలో తమదైన ముద్ర వేసిన విజయ్, రష్మికలు ఇప్పుడు వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టడం సంతోషకరం. వారిద్దరి జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను” అని ఆకాంక్షించారు.?ఈ వేడుకలో పల్లా రాజేశ్వర్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పుస్తె మట్టేలు పంపిణీ.

మేకార్తి దినపత్రిక మార్చి 5 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



కరీంనగర్ డైరీ బీసీయు పోచన్నపేట్ పరిధిలో గల ఎంపీఐ చుంచనకోట సెంటర్ లో పాలు పోసే రైతు బింగి లక్ష్మి తిరుపతి యొక్క కుమార్తె వివాహానికి కరీంనగర్ డైరీ వారి “ కల్యాణమస్తు “ పథకంలో భాగంగా ఎం సి సి హుస్నాబాద్ మేనేజర్ ( పి మరియు ఐ) కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పుస్తే మట్టెలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు వివిధ పథకాల రూపంలో లాభాన్ని చేకూర్చడమే ధ్యేయంగా కరీంనగర్ డైరీ స్థాపించ బడింది అని మేనేజర్ అన్నారు.ఈ కార్రక్మమంలో సీనియర్ సూపర్వైజర్ సిర్ర కరుణాకర్ రెడ్డి, ఎం పి ఐ చుంచనకోట అధ్యక్షుడు గుంటి రజిత రాములు,పోచన్నపేట ఇన్చార్జి పోచంపల్లి శివకుమార్, సూపర్ వైజర్ కామిడి దిలీప్ రెడ్డి ,వెటర్నరీ అసిస్టెంట్ అరవింద్,వధువు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి.



మేకార్తి దినపత్రిక మార్చి 5 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

మధిర పట్టణ కేంద్రంలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్‌లో మరియు జనగామ పట్టణంలోని 11వ వార్డుకు చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకులు నీల యాదగిరి కుమారుడి వివాహ వేడుకల్లో జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరు లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు వురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వివాహ వేడుక మహోత్సవం



మే కార్తీ దినపత్రిక మార్చ్5 కరీంనగర్ రూరల్ రిపోర్టర్ విజయ్ మోహన్ రెడ్డి

ఈరోజు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి శ్రీ రొంటాల సుహాసిని మనోజ్ రావు గారు 30 వ వార్డు పెద్దలు శ్రీమతి శ్రీ గుడిపాటి లక్ష్మీ పుల్లారెడ్డి గారి దంపతుల 50వ వివాహ వార్షికోత్సవం కు చాలా ఘనంగా జరిగింది ఇ కార్యక్రమం కు చాలా మంది హాజరు కావడం జరిగింది.

వేదుకకు హాజరు అయినా వరంధారికి సంతోషంతో ప్రత్యేక అభినందనలు తెలీయచేశారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్ క్యాలండర్ ఆవిష్కరించిన కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్.



మేకార్తి దినపత్రిక మార్చి 5 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో వారు స్వయంగా తీసిన పక్షుల చిత్రాలతో కూడిన క్యాలండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా జగిత్యాల జిల్లా పరంగా విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్ జిల్లా అధ్యక్షులు గోపి, ఉప అధ్యక్షులు ఏం డి రహీం, ఏం ,డి హైమద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కే డిగ్రీ కళాశాలలో విక్సిట్ భారత్ కామారెడ్డి స్థాయి ఉపన్యాస పోటీలు..

మేకార్తి దినపత్రిక
స్థానిక ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాల కామారెడ్డిలో విక్సిట్ భారత్ యూత్ పార్లమెంట్ జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలను 05.03.2026 నాడు ఉదయం 10.00 గంటలకు నిర్వహించడం జరుగుతుందని మేరా యువభారత్ డి.వై.ఓ. శైలి బెల్లాల్ తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అంజయ్య ఆర్కే సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ. భారత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి

ఆర్కే డిగ్రీ కళాశాలలో విక్సిట్ భారత్ కామారెడ్డి స్థాయి ఉపన్యాస పోటీలు స్థానిక ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాల కామారెడ్డిలో విక్సిట్ భారత్ యూత్ పార్లమెంట్ జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలను 05.03.2026 నాడు ఉదయం 10.00 గంటలకు నిర్వహించడం జరుగుతుందని మేరా యువభారత్ ఢీ శైలి బెల్లాల్ గారు, తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అంజయ్య ఆర్కే సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ. భారత ప్రభుత్వం ఎంతో




ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి విక్సిట్ భారత్ యూత్ పార్లమెంట్ జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలలో మై భారత్ పోర్టల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న 18 సంవత్సరాల నుంచి 25 సంవత్సరాల మధ్య ఉన్నటువంటి విద్యార్థులందరూ ఉదయం 10.00 గంటలకు హాజరవ్వాలని, ఎవరైతే ఈ జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ తో విజేతలుగా నిలుస్తారో వారిలో 5గురు రాష్ట్ర స్థాయికి ఎంపిక అవుతారని, ఇలాంటి కార్యక్రమాలలో యువత ఎల్లప్పుడూ ముందుండాలని పేర్కొన్నారు. విక్సిట్ భారత్ యూత్ పార్లమెంట్ జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలలో మై భారత్ పోర్టల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న 18 సంవత్సరాల నుంచి 25 సంవత్సరాల మధ్య ఉన్నటువంటి విద్యార్థులందరూ ఉదయం 10.00 గంటలకు హాజరవ్వాలని, ఎవరైతే ఈ జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ తో విజేతలుగా నిలుస్తారో వారిలో 5గురు రాష్ట్ర స్థాయికి ఎంపిక అవుతారని, ఇలాంటి కార్యక్రమాలలో యువత ఎల్లప్పుడూ ముందుండాలని పేర్కొన్నారు.

# వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు

- ఆరోగ్యం కోసం వాకింగ్... ఆనందం కోసం హోలీ పండుగ

మేకార్తి దినపత్రిక
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని రాజీవ్ యువశక్తి ఎన్టీఆర్ స్టేడియంలో బుధవారం ఉదయం హోలీ సంబరాలు కోలాహలంగా జరిగాయి. అచ్చంపేట వాకర్స్ అసోసియేషన్




ఆధ్వర్యంలో హోలీ వేడుకలు అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మరియు పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. నిత్యం ఆరోగ్యం కోసం శ్రమించే వాకర్స్ అందరూ పండుగ వేళ కలసికట్టుగా ఉండాలని ఐక్యత చాటి చెప్పారు. కుల మతాలకు రాజకీయాలకు అతీతంగా హోలీ సంబరాలు జరుపుకోవాలని సూచించారు. ఆరోగ్యం కోసం వాకింగ్ చేస్తామని ఆనందం కోసం హోలీ పండుగ చేశామని హర్షం వ్యక్తం చేశారు. అసోసియేషన్ సభ్యులందరూ ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# ఎమ్మెల్యే రమణారెడ్డి ఒక 'అవినీతి చక్రవర్తి..

- ప్రాణహాని తలపెట్టి సానుభూతి డ్రామాలాడుతున్నారు గీరెడ్డి మహేందర్ రెడ్డి ఫైర్

మేకార్తి దినపత్రిక
?కామారెడ్డి ఎమ్మెల్యే రమణారెడ్డి రాజకీయ ముసుగులో సాగిస్తున్న అరాచకాలు, అవినీతి దందాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గీరెడ్డి మహేందర్ రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన రమణారెడ్డిపై నిప్పులు చెరిగారు. తన అవినీతి సామ్రాజ్యం కూలిపోతుందనే భయంతోనే రమణారెడ్డి తనపై భౌతిక దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. రమణారెడ్డి కేవలం ఒక ఎమ్మెల్యే కాదు, ఆయనో పెద్ద అవినీతి తిమింగలం అని మహేందర్ రెడ్డి విమర్శించారు. ఇన్నాళ్లూ ఆయన అక్రమాలతో ఇబ్బంది పడ్డ బాధితులు ఇప్పుడు ధైర్యంగా బయటకు వస్తున్నారు. ఈ పాపాలు ఎక్కడ బట్టబయలు అవుతాయో అన్న వణుకు



రమణారెడ్డిలో మొదలైంది" అని ఎద్దేవా చేశారు. ?గూండాలతో దాడి చేయించి. బాధితుడినే నిందితుడిగా మార్చారు. ?ఎమ్మెల్యే రమణారెడ్డి మరియు 8వ వార్డు కౌన్సిలర్ ఏనుగు శ్రీధర్ రెడ్డి తనను పదేపదే ఫోన్ చేసి పిలిపించారని మహేందర్ రెడ్డి వెల్లడించారు. కామారెడ్డి అభివృద్ధి కోసం కలిసి పనిచేద్దామని రమ్మంటే, ఒక మధ్యవర్తిలా నేను వెళ్లాను. కానీ, అక్కడ వందలాది మంది బీజేపీ కార్యకర్తలతో నాపై దాడి చేయించి, నన్ను బలిపశువును చేశారు. 65 ఏళ్ల వయసున్న నేను ఒక్కడినే వందలాది మంది ఉన్న చోటికి దాడికి వెళ్తానా? ఇది రమణారెడ్డి ఆడుతున్న పక్కా ప్లాన్. దమ్ముంటే గుడిలో ప్రమాణం చేద్దాం రండి నేను దాడి కోసం వెళ్లలేదని పచ్చిబట్టలతో గుడిలో ప్రమాణం చేస్తాను. నన్ను పిలవలేదని రమణారెడ్డి, శ్రీధర్ రెడ్డి ప్రమాణం చేయగలరా రమణారెడ్డి క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన ఘటనలో నా వెంట ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఉన్నా.. ఇంద్ర చౌక్ నుండి రమణారెడ్డి ఇంటి వరకు నేను ముక్కు నేలకు రాస్తాను. రమణారెడ్డి ఊసరవెల్లి' రాజకీయం.. ప్రజలు గమనిస్తున్నారు. ?ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన రమణారెడ్డి, ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించడానికే ఈ 'హత్యాయత్నం' డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. గతంలో విద్యార్థి ఉద్యమాల సమయంలో రమణారెడ్డి కుటుంబాన్ని కాపాడింది షబ్బీర్ అలీ గారని గుర్తు చేశారు. ఇంతటి దిగజారుడు, చిల్లర రాజకీయం చేస్తాడని ఊహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ?రమణారెడ్డి వల్ల నాకు ప్రాణహాని ఉంది, పోలీసుల రక్షణ కావాలి. నా కారును ధ్వంసం చేసి, నాపైనే అక్రమ కేసులు పెట్టడం రమణారెడ్డి అహంకారానికి నిదర్శనం. ఈ ఊసరవెల్లి రంగులు ప్రజల ముందు బయటపడ్డాయి. ఈ అక్రమ కేసులపై నేను న్యాయపోరాటం చేస్తాను, రమణారెడ్డి నిజస్వరూపం బయటపెట్టే వరకు నిద్రపోను" అని మహేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పండ్లరాజు, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, కామారెడ్డి మండల అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్ రెడ్డి, బిక్నూర్ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు ఐరన్ సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డును ఆక్రమించిన ప్రైవేటు వ్యక్తులు. ఇబ్బందుల్లో కాలనీవాసులు

- మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి చర్య తీసుకోవాలని విన్నపం

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా సమీపంలోని లింగాల రోడ్డులో గల రైతు పాలకేంద్రం పక్కన ఉన్నటువంటి అంతర్గత రోడ్డును ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకున్నారు. రోడ్డుపై జనరేటర్ మరియు ఎయిర్ కూలర్లు ఏర్పాటు చేయడంతో ఆ దారిలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ తరుణంలో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇట్టి విషయంపై మున్సిపల్ అధికారులు మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి రోడ్డు అక్రమణకు పాల్పడిన వారిపై చర్య తీసుకొని జనరేటర్ మరియు ఎయిర్ కూలర్లు తొలగించి రోడ్డును వినియోగంలోకి తీసుకురావాలని ఆ కాలనీవాసులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్రాబాద్ మండలంలో ఘనంగా హోలీ సంబరాలు

- కులమతాలకు అతీతంగా రంగుల మయంగా పండుగ వాతావరణం

మేకార్తి దినపత్రిక
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలో బుధవారం హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా నాయకులు మరియు ప్రజలు ఒకరిపై



ఒకరు రంగులు పోసుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మానవ జీవితంలో కష్టసుఖాలను కూడా రంగుల వలె సమానంగా స్వీకరించాలని నాయకులు అన్నారు. ప్రధాన కూడళ్లలో డీజే పాటలకు యువత నృత్యాలు చేస్తూ అత్యంత ఉత్సాహంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా అమ్రాబాద్ మండలం అంతా రంగుల మయంగా మారి పండుగ వాతావరణం సంతరించుకుంది. మహిళలు చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొని ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో నాయకులు గంగిశెట్టి నాగరాజు , డీజే రాజు,గోలి లింగం, కుమార్ గౌడ్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ బౌలర్లను వేటాడేసిన సంజు శాంసన్.. సెహ్వాగ్ రికార్డు బ్రేక్ రోహిత్ శర్మ రికార్డు సమం

మే కార్తి దినపత్రిక, మార్చు 05 ప్రతినిధి
ి20 ప్రపంచ కప్ 2026లో రెండవ సెమీ-ఫైనల్ మ్యాచ్ ఈరోజు ముంబైలోని వాంఖడే స్టేడియంలో భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో, ఇంగ్లాండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో భారత జట్టు మొదట బ్యాటింగ్ చేస్తుంది. ఆరంభంలోనే తడబడిన భారత్ అభిషేక్ శర్మ వికెట్ కోల్పోయింది. సంజు సామ్సన్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు కానీ సెంచరీ మిస్సయ్యాడు. ఇషాన్ కిషన్, శివం దూబే నుండి అతనికి మంచి మద్దతు లభించింది. సంజు శాంసన్ ఇంగ్లీష్ బౌలర్లను వేటాడాడు. బౌలర్లకు చెమటలు పట్టిస్తూ పరుగుల వరద పారించాడు. సంజు 42 బంతుల్లో 07 సిక్సులు, 08 ఫోర్లతో 89 పరుగులు చేసి సెంచరీ మిస్ అయ్యాడు. సంజు అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి కేవలం 26 బంతుల్లోనే అర్ధ సెంచరీ చేశాడు. పవర్‌ప్లేలో ఎక్కువ పరుగులు సాధించి వీరేంద్ర సెహ్వాగ్ రికార్డును బద్దలు కొట్టాడు. సంజు సామ్సన్ పవర్‌ప్లేలో ఈ 67 పరుగులలో 41 పరుగులు చేసి సెహ్వాగ్‌ను అధిగమించాడు. ి20 ప్రపంచ కప్ పవర్‌ప్లేలో భారతదేశం తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో సంజు ఇప్పుడు రోహిత్ శర్మతో కలిసి నాల్గవ స్థానాన్ని పంచుకున్నాడు. రోహిత్ పవర్‌ప్లేలో కూడా 41 పరుగులు చేశాడు, 2016లో వెస్టిండీస్‌పై ఈ ఘనతను సాధించాడు.




2007లో న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 ప్రపంచకప్‌లో పవర్‌ప్లేలో 40 పరుగులు చేసిన సెహ్వాగ్ రికార్డును సంజు అధిగమించాడు. 2024 టీ20 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియాపై పవర్‌ప్లేలో 51 పరుగులు చేసిన రోహిత్ శర్మ కూడా ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. 2021లో స్కాట్లాండ్‌పై 50 పరుగులు చేసిన కేఎల్ రాహుల్ ఈ జాబితాలో రెండవ స్థానంలో ఉన్నాడు.బి

# రైతు శ్రేయస్సు కోసమే జాతీయ సేవా పథకం -ఎమ్మెల్యే జారె

మేకార్తి దినపత్రిక
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం మండలంలోని మల్లాయిగూడెం గ్రామంలో ఏర్పాటు చేయబడింది ఈ కార్యక్రమానికి,జారె ఆదినారాయణముఖ్య అతిథిగా హాజరై రైతులు లాభసాటి వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు సాధించటం కోసం ఆధునిక వ్యవసాయ సాంకేతికత ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సాగు వ్యయాన్ని తగ్గించే మార్గాలు పంటల ఉత్పత్తిని పెంచే సూచనలు అందించబడతాయని పేర్కొన్నారు పాల్గొన్న రైతులు ఈ శిబిరం ద్వారా చాలా ఉపయోగకరమైన సమాచారాన్ని పొంది ఆచరించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంఘం వెంకటమ్మ , వ్యవసాయ కళాశాల డీన్ హేమంత్ కుమార్, రాంప్రసాద్, స్రవంతి , తేజ, ఏవో శ్రీనివాస్ రావు , ఎన్ రవీంద్ర , సూరిబాబు జామ భూబమ్మ స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యే జారే ను మర్యాదపూర్వకంగా కలిసిన సెక్రటరీ బండి అనంత్

మేకార్తి దినపత్రిక
పంచాయతీ కార్యదర్శి గా బాధ్యతలు చేపట్టిన బండి అనంత్ కుమార్ బుధవారం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను గండుగులపల్లి గ్రామంలో గల వారి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి పరిచయం చేసుకున్నారు.



ఈ సందర్భంగా దమ్మపేట మండల కేంద్రం మరియు మేజర్ పంచాయతీ అయిన దమ్మపేట ను మోడల్ పంచాయతీ గా అభివృద్ధి చేయాలని సెక్రటరీ కి ఎమ్మెల్యే సూచించారు. ప్రధాన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబులతో అన్నారు.

# ఉద్యోగాలకు ఎసరు పెడుతున్న విద్యుత్ బస్సులు

మేకార్తి దినపత్రిక, మార్చ్
విద్యుత్‌బస్‌ల వల్ల ఆర్టీసి రక్షణ, కార్మికులకు, ఉద్యోగులకు ఎసరు వస్తుందని, కేంద్ర ప్రభుత్వ విద్యుత్ బస్‌ల విధానంలో మార్పులు కోసం ఐక్య పోరాటం జరగాల్సిన అవసరం వుందని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) చెపుతూనే వస్తున్నది. అనుకున్నట్టే ఫిబ్రవరి 6న హైదరాబాద్ రీజనల్ మేనేజరు విడుదల చేసిన లేఖ నెం. ఆ విషయాన్ని మరింత ధృవీకరిస్తుంది. వారి రీజియన్ లో 45 విద్యుత్ బస్‌లు నడుపుతున్నామని, కాబట్టి 2024 షెడ్యూల్స్ ప్రకారం వున్న మెకానిక్‌లలో అరవై మంది అదనంగా వున్నారని, వారిని కండక్టర్స్, డ్రైవర్స్‌గా రీ–క్యాటగిరైజేషన్ చేస్తామని, వారి వద్ద నుండి అనుమతి పత్రాలు తీసుకోవాలని ఆ లేఖలో పేర్కొంది.విద్యుత్ బస్‌ల సంస్థ ఓలెక్ట్రా కంపెనీకి టిజిఎస్ ఆర్టీసి యాజమాన్యానికి 1085 విద్యుత్‌బస్‌ల కోసం 'లెటర్ ఆఫ్ ఇంటెంట్' (దీని విలువ రూ.1800 కోట్లు) ఇచ్చారని, ఇరవై నెలల పరిధిలో ఆ సంస్థ విద్యుత్ బస్‌లను అందిస్తుందని ఓలెక్ట్రా కంపెనీ ప్రకటించింది. 45 బస్‌లు వస్తేనే అరవై మంది మెకానిక్‌లు అదనపు సిబ్బందిగా తేలితే, 1085 బస్‌లు వస్తే మెకానిక్‌లు, డ్రైవర్లు ఎంతమంది ఉద్యోగాలకు ఎసరు వస్తుందో ఊహిస్తేనే ఆందోళన కలుగుతుంది. విద్యుత్ బస్‌ల కొనుగోలు, నిర్వహణ, ఆపరేషన్, ఆర్టీసిలే నిర్వహించేలా కేంద్ర ప్రభుత్వ విద్యుత్ బస్‌ల విధానంలో మార్పులు చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐఆర్‌టీడబ్ల్యూఎఫ్), టిఎస్‌ఆర్టీసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్)లు డిమాండు చేశాయి. తెలంగాణ రాష్ట్రంలో 2023 డిసెంబర్ 10న రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించినప్పటి నుంచి రోజూ ఈ విషయంలో ప్రభుత్వం చేస్తున్న మార్పులు, ఆర్టీసిలపై వాటి ప్రభావం, కార్మికుల ఉద్యోగ భద్రత ప్రమాదంపై, ఆర్టీసి పరిరక్షణకు వస్తున్న ప్రమాదాన్ని ఎప్పటికప్పుడూ కార్మికులు, ప్రజల దృష్టికి తీసుకువస్తున్నాయి.సమస్యపై లోతుగా అధ్యయనం చేసిన తర్వాత విద్యుత్ బస్‌ల విధానానికి ప్రత్యామ్నాయాలను ముందుకు తెస్తూ 2025 సెప్టెంబర్ 12న దేశవ్యాప్తంగా "ఘుజవ ూఖ ఋఖఎ" గా పాటించాయి.. దీనిపై కార్యాచరణను నిర్ణయించడానికి గాను 2025 నవంబర్ 23న చెన్నై నగరంలో జాతీయ సదస్సు నిర్వహించాయి. ఇదే సమస్యపైన 2026 జనవరి 22న డిమాండ్స్ డేని పాటించాయి. హైదరాబాద్ రీజియన్‌లో మెకానిక్‌ల రీ– క్యాటగిరైజేషన్‌ను ఆపాలని, విద్యుత్ బస్‌ల విధానంలో మార్పులు చేసి ఆర్టీసిలకు ఇవ్వాలని



2026 ఫిబ్రవరి 17న డిమాండ్స్ డేని చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 2026 ఫిబ్రవరి 12న జరిగిన సమ్మెలో ఎస్‌డబ్ల్యూఎఫ్ సభ్యులు సంపూర్ణంగా పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానంలో మార్పుకోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయకపోగా, ప్రయివేటు విద్యుత్ బస్‌ల విధానాన్ని ప్రోత్సహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యుత్ బస్‌లను సమకూర్చుకొంటున్నది. ఈ విధానంలో మార్పు జరగకుండా, ఆర్టీసిలు తమ మనుగడ సాగించడం కష్టం. అలాగే ఉద్యోగులకు కూడా ముప్పు వస్తుంది. కాబట్టి ఈ విద్యుత్ బస్‌ల విధానంలో మార్పు కోసం ఆర్టీసిలోని అన్ని కార్మిక సంఘాలు సమైక్య ఆందోళనకు ముందుకు రావాల్సి వుంటుంది.అసలు ఈ విద్యుత్‌బస్‌ల పథకంలో ఏం వున్నాయో చూద్దాం. భారతదేశంలో కాలుష్య నియంత్రణ కేవలం ఆర్టీసి బస్‌ల స్థానంలో విద్యుత్‌బస్‌లను తీసుకొని రావడం వల్లనే సాధ్యమవుతుందని ప్రజలను నమ్మించేలాగా ప్రభుత్వాలు ప్రచారం చేస్తున్నాయి. దేశంలో మొత్తం వాహనాలు 42 కోట్లు వుంటే, అందులో ద్విచక్ర వాహనాలు 30 కోట్లు, కార్లు, జీపులు ఐదు కోట్లు, లారీలు, బస్‌లు వంటివి ఏడు కోట్లు వున్నాయి. నిటి ఆయోగ్ లెక్కల ప్రకారం అందులో ఆర్టీసి బస్‌లు వున్నది కేవలం 1,40,000 మాత్రమే ప్రభుత్వం నిజంగా పర్యావరణాన్ని రక్షించాలనుకున్న, కర్బన్ ఉద్గారాలను తగ్గించాలను కున్న కూడా వ్యక్తిగత వాహనాలు తగ్గించి ప్రజారవాణాను అభివృద్ధి చేయాలి. నిటి ఆయోగ్ లెక్కల ప్రకారమే భారతదేశంలో తక్షణ అవసరంగా 8 లక్షల బస్‌లు కావాలి. కానీ భారతదేశంలోని వాహనాలలో 0.033శాతం మాత్రమే ఆర్టీసి బస్‌లు వున్నాయి. ఎనిమిది లక్షల బస్‌లు తీసుకొచ్చినా 0.190శాతం మాత్రమే వుంటాయి. కానీ, పాలకులు ఆర్టీసిల విస్తరణను అడ్డుకున్నారు. అదే సమయంలో పర్యావరణ పరిరక్షణ పేరున ఆర్టీసిలను ప్రయివేటు కార్పొరేట్లకు కట్టబెడ్తూ, ఆర్టీసిలను నిర్వీర్యం చేస్తున్నాయి.విద్యుత్ బస్‌ల ప్రస్థానం 2015 పారిస్ సదస్సు అనంతరం భారతదేశంలో విద్యుత్ బస్‌ల విధానం 2015లోనే ప్రకటన. పాస్టర్ అడాప్షన్ ఆఫ్ ...

## రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అధికారిక ఫీజులకు మించి చెల్లింపు కోరితే పౌరుడు ఏమి చేయాలి?



ఆస్తి కొనుగోలు లేదా విక్రయం సమయంలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వెళ్లే ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా, చట్టంలో పేర్కొన్న ఫీజులకు అదనంగా చెల్లింపులు చేయాలని సూచించే పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఇటువంటి సందర్భాల్లో పౌరులు తమ చట్టబద్ధ హక్కులను తెలుసుకోవడం అత్యంత అవసరం.

వాస్తవాలు ( దా ఫాస్ట్):

అవినీతి నిరోధక చట్టం, 1988 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగి తన అధికారిక విధిని నిర్వర్తించడానికి అనధికారికంగా ధనం కోరడం శిక్షార్హమైన నేరం.రిజిస్ట్రేషన్ ప్రక్రియలో చెల్లించవలసిన మొత్తం స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ ఫీజులు మాత్రమే; ఇవి ప్రభుత్వ నియమాల ప్రకారం నిర్ణయించబడతాయి.

అధికారిక రసీదు లేకుండా తీసుకునే ఏ చెల్లింపుకూ చట్టబద్ధత ఉండదు.

ప్రతి పౌరుడికి పారదర్శకమైన ప్రభుత్వ సేవలను పొందే హక్కు రాజ్యాంగం కల్పించింది.పరిష్కారం (దా సొల్యూషన్ –స్టెప్ బై స్టెప్ ):ఏ చెల్లింపైనా అధికారిక రసీదు ఇవ్వాలని స్పష్టంగా కోరండి. సంబంధిత అధికారి పేరు, తేదీ, సమయం వంటి వివరాలను నమోదు చేసుకోండి.రాష్ట్ర (ఏసీబీ ) కు ఆన్‌లైన్ లేదా లిఖితపూర్వక ఫిర్యాదు చేయండి.పనిలో అనవసర ఆలస్యం జరిగితే జిల్లా రిజిస్ట్రార్‌ను సంప్రదించండి. మీ డాక్యుమెంట్ స్థితి తెలుసుకోవడానికి 2005 కింద సమాచార హక్కు దరఖాస్తు ఇవ్వవచ్చు.గమనించవలసినది:ప్రభుత్వ సేవ అనేది పౌరుని హక్కు. విధి నిర్వహణకు బదులుగా అనధికారిక చెల్లింపులు కోరడం చట్టం అనుమతించదు.ప్రజల్లో చట్ట అవగాహన పెరగడం సమాజానికి మేలు చేస్తుంది. అవసరమైన వారికి ఈ సమాచారాన్ని పంచండి.

# గూడెం గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

మేకార్తి దినపత్రిక మార్చి 5:
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఏడవ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈరోజు మంచి ముత్యాలతో శ్రీ ఆండాళ్ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా వేద పండితులు ప్రవీణ్‌ఆచార్య సమక్షంలో జరిగింది. గూడెం గ్రామంలో కొలువుదీరిన వెంకటేశ్వర స్వామి సాక్షాత్తు తిరుమల తిరుపతిని తలపించే విధంగా కోరిన కోరికలు తీర్చే ఈ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి వివిధ గ్రామాల ప్రజలు హైదరాబాద్ నుంచి గాని వివిధ ప్రాంతాల నుంచి గాని అధిక సంఖ్యలో ఇక్కడికి రావడం జరుగుతుంది . ఆ విధంగా ఈ నారాయణుడు కోరిన కోరికలు తీరుస్తాడని ప్రజల నమ్మకం ఈ కళ్యాణ మహోత్సవానికి శాశ్వత అధ్యక్షులు మాధవి వెంకటేశ్వరరావు గారు హైదరాబాదులో ఉంటూ ప్రతి సంవత్సరం ఈ బ్రహ్మోత్సవాలను బ్రహ్మాండంగా నిర్వహిస్తున్నారు . వీరికి సరిత రామాపతి రావు, భైరనేని శృతి వెంకటేశ్వరరావు,విద్యాసాగర్ రావు సహకరిస్తూ వస్తున్నారు. వృత్తిరీత్యా వ్యాపారరీత్యా పట్టణాల్లో ఉండి కూడా కన్న పల్లెను వదలకుండా ఈ బ్రహ్మోత్సవాలను ప్రతి ఏటా వారు ఘనంగా నిర్వహిస్తున్నారు .




అదేవిధంగా ఈరోజు అన్నదాన కార్యక్రమాన్ని శరత్ రావు నిర్వహించారు.వారు ప్రతి ఏటా అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్నారు. ఈ అన్నదానానికి రాప్స్ రాయల్ వంటల బృందం రుచికరమైన వంటలు చేయడం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానితులుగా చిక్కాల రామారావు విజయరామరావు ప్రవీణ్ రావ్ ముస్తాబాద్ మండల సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి ఈ కళ్యాణ మహోత్సవానికి రావడం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో ఆలయ చైర్మన్ గంగారావుపేట బాలయ్య, వరలక్ష్మి హాస్పిటల్ డాక్టర్ సాగర్ చిట్నేని అంజన్ రావు చిట్నేని శ్రీనివాసరావు గ్రామ సర్పంచ్ తాటిపల్లి శంకర్ ఉపసర్పంచ్ దగ్గు భవిత నవీన్ పాలకవర్గం తాంద్రగిరిరావు లింగంపల్లి ఎల్లా గౌడ్ జిల్లెల్ల మల్లేశం కుంట రవి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్టీ జోన్-1 పరిధిలో పలువురు సీఐల బదిలీ

**– సిరిసిల్ల టౌన్ ఎస్‌హెచ్‌ఓగా నెమ్మని శ్రీనివాస్**

మేకార్తి దినపత్రిక, ఆర్చ్ 05 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి
తెలంగాణ రాష్ట్ర మల్టీ జోన్–1 పరిధిలో పరిపాలనా కారణాల దృష్ట్యా పలువురు పోలీస్ ఇన్‌స్పెక్టర్లను (సివిల్) బదిలీ చేస్తూ మల్టీ జోన్–1 ఐజీపి ఎస్. చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు ఈ బదిలీల్లో ప్రధానంగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు సంబంధించి కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. కామారెడ్డి సిసిఎస్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న నెమ్మని శ్రీనివాస్‌ను సిరిసిల్ల టౌన్ ఎస్‌హెచ్‌ఓగా బదిలీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న కాస్పరాజు కృష్ణను హైదరాబాద్‌లోని ఐజీపి కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. కరీంనగర్ పీసీఆర్‌లో ఉన్న ఓదెల వెంకటేశ్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నియమించగా, అక్కడ విధులు నిర్వర్తిస్తున్న బాలుసాని శ్రీనివాస్‌ను ఐజీపి కార్యాలయానికి బదిలీ చేశారు. అలాగే, రాజన్న సిరిసిల్ల డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న కదిర నాగేశ్వరరావును సిరిసిల్ల రూరల్ సర్కిల్‌కు బదిలీ చేయగా, రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న కోలాని మొగిలిని డిసిఆర్‌బికి బదిలీ చేస్తూ పరస్పర మార్పులు చేశారు. మరోవైపు రామగుండం సిసిఎస్‌లో ఉన్న వై. కృష్ణారెడ్డిని గతంలో జగిత్యాల జిల్లా ధర్మపురి సర్కిల్‌కు బదిలీ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేశారు. అదేవిధంగా ధర్మపురి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న ఎ. రాంనర్సింహారెడ్డిని ఐజీపి కార్యాలయానికి బదిలీ చేస్తూ గతంలో ఇచ్చిన ఉత్తర్వులను కూడా రద్దు చేస్తూ తాజా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



# ఈనెల 6వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

మేకార్తి దినపత్రిక,05 మార్చ్
తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంల మార్చి 6తేదీ నుంచి జూన్ 12 తేదీ వరకు పేద ప్రజల కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలను గ్రామీణ ప్రజలకు 99 రోజుల కార్యక్రమం లో గ్రామంలోని యువజన సంఘాలు మహిళా సంఘాలు అంబేద్కర్ సంఘాలు స్వచ్ఛంద సంస్థలు.. ట్రస్టులు సేవా సంస్థలు విద్యార్థులు యువత భాగస్వామ్యం అయి గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని భారత్ నిర్మాణం వాలంటరీ.... రాష్ట్ర యువజన సంఘాల నాయకులు.... చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు వేముల మార్కండేయులు పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేస్తున్న యువజన కార్యక్రమాలు... పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందే విధంగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా యువత అంకితభావంతో పనిచేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతంలోని యువత యువజన సంఘాలు గ్రామాల అభివృద్ధి కోసం పునరంకితం కావాలని కోరారు. నిరుద్యోగులైన యువత కోసం కెరీర్ గైడెన్స్... జాబ్ మేళాలను... కుట్టు శిక్షణా కేంద్రాలను ఉపాధి పథకాలను యువతకు శిక్షణ పొందాలని. కంప్యూటర్ పరిజ్ఞానం యువత విద్యార్థులు శిక్షణ తీసుకోవాలని కోరారు. పెరుగుతున్న పోటీ ప్రపంచంలో వ్యవసాయరంగం లో యువత నూతన సాంకేతిక విప్లవాన్ని స్వాగతించాలి అని కోరారు. యువత వ్యవసాయ పనులు చేయడానికి ముందుకు రావాలి. గ్రామంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను విన్నవించే అవకాశం ఇచ్చిన ప్రభుత్వం కృషి చేస్తుందని మార్కండేయులు



తెలిపారు. ప్రజా పాలన... ప్రగతి ప్రణాళికలో తప్ప క యువజన సంఘాలు మహిళా సంఘాలు అంబేద్కర్ సంఘాలు స్వచ్ఛంద సంస్థలు తప్పకుండా హాజరుకావాలని కోరారు. ప్రజల అవసరాలు గుర్తించి ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకరావడం యువన సంఘాలు యువత విద్యార్థులు కృషి చేయాలి. గ్రామీణ ప్రజలను ప్రభుత్వం సంకల్పించిన ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రోగ్రామును విజయవంతం చేయాలని యున సంఘాలకు వేముల మార్కండేయులు పిలుపునిచ్చారు. ప్రభుత్వం తలపెట్టిన ప్రభుత్వ లక్ష్యం పేద ప్రజలకు అందే విధంగా యువజన సంఘాలు మహిళా సంఘాలు అంబేద్కర్ సంఘాలు విస్తప్రచారం చేయాలని వేముల మార్కండేయులు కోరారు. ప్రజలను ఎక్కువ సంఖ్యలో భాగస్వామ్యం అయ్యేటట్టు యువజన సంఘాలు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం వివిధ రకాల పథకాలపై అధికారులు అవగాహన కల్పిస్తున్నారని ఇందులో యువజన సంఘాలు స్వచ్ఛంద సంస్థలు అంబేద్కర్ సంఘాలు మహిళా సంఘాలు అవగాహన మై భారత్ యువ కేంద్రాలు ... యువజన క్రీడల శాఖ ద్వారా యువజన సంఘాలను చక్కని మార్గదర్శకత్వం చేసి విద్యార్థి యువతకు ఉపాధి శిక్షణ ఇవ్వాలని వేముల మార్కండేయులు స్పష్టం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బెద్రం తిరుపతి రెడ్డి



మేకార్తి దినపత్రిక, మార్చ్ 05 ఇల్లంతకుంట మండల రిపోర్టర్ ఎల్ రాజు
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల రామోజిపేట గ్రామంలో ఫౌండేషన్ సభ్యుల చొప్పరి.వంశీ రూపా వివాహ మహోత్సవంలో బెంద్రం.తిరుపతి రెడ్డి మండల యువజన సంఘాల అధ్యక్షులు, నాయకులు పలుమారు.రవి పెండ్యాల.అరవింద్ చొప్పరి.శ్రీకాంత్ రేగుల.ప్రశాంత్ బొల్లం.రాంసగర్ పయ్యావుల.నవీన్ రాజేష్ పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించారు

## హైదరాబాద్‌లో 35,000 లంచం తీసుకుంటూ జిహెచ్ఎంసి ఎగ్జామినర్‌ను ఏసీబీ అరెస్ట్

మేకార్తి దినపత్రిక, మార్చ్ 05 హైదరాబాద్
సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో పనిచేస్తున్న జిహెచ్ఎంసి అకౌంట్స్ సెక్షన్ ఎగ్జామినర్‌ను లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.
రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఫైల్‌ను +ఎవీజ హెడ్ ఆఫీస్‌కు పంపించేందుకు ?40,000 డిమాండ్ చేసి 35,000 స్వీకరించినట్లు అధికారులు తెలిపారు.
లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్ట్ చేశారు. కేసు దర్యాప్తులో ఉంది




PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com